
# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

మంగళవారం 7, అక్టోబర్ 2025


## గ్రామ రెవెన్యూ పాలనకు పునర్ వైభవం

*** జి.పి.ఓల నియామకంతో గ్రామస్థాయిలో బలోపేతం**

జైపూర్, అక్టోబర్ 06, ప్రభాతవార్త


***గ్రామ పరిపాలన అధికారు(జి.పి.ఓ)ల నియామకంతో గ్రామ రెవెన్యూ పరిపాలన పునర్ వైభవం సంతరించుకొంది. గ్రామ పరిపాలనకు సంబంధించి జి.పి.ఓలకు సొంత గ్రామం, నియోజకవర్గం గాకుండా వేరే నియోజకవర్గంలో పోస్ట్‌లు కేటాయించారు.***

రెవెన్యూ వ్యవస్థలో అవినీతి పెరిగి పోయి, భ్రష్టు పట్టి పోయిందని, ప్రక్షాళన చేయాలనే నెపంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2020 ఆగస్టు 1న వి.ఆర్.ఓ(విలేజ్ రెవెన్యూ అధికారి) వ్యవస్థను, 2023 ఆగస్టు 10న వి.ఆర్.ఏ (విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్) వ్యవస్థలను రద్దు చెసి, విఆర్ఓ, విఆర్ఏలను మున్సిపల్ శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలలో జూనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి కల్పిస్తూ సర్దు బాటు చేసింది. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ కనుమరుగైంది. దీంతో ఒక్కసారిగా గ్రామాల్లో రెవెన్యూ పాలనకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి, గ్రామంలో ఏ చిన్న సమస్య తలెత్తిన తహశీల్దార్ కార్యాలయ తలుపు తట్టిన సమస్యలు అపరిష్కృతమై భూ సమస్యలు జటిలమాయ్యాయి. ప్రతి గ్రామంలో రెవెన్యూ సేవలను అందుబాటులోకి తెస్తుకొచ్చేందుకు ప్రభుత్వం చాలా కసరత్తులు చెసి, భవిష్యత్‌లో న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా విఆర్ఓ, విఆర్ఏలకు నామ మాత్రపు అర్హత పరీక్ష నిర్వహించి, వారిని గ్రామ పాలన అధికారి (జి.పి.ఓ)లుగా నియమించింది.

**జిపిఓల నియమాకంతో గ్రామ స్థాయిలో బలోపేతం..**

గ్రామల్లో తలెత్తే భూ సమస్యలు పరిష్కారించడం పాటు, ఎన్నికల నిర్వహణలో బి.పి.ఓలుగా వ్యవహరించనున్నారు. ప్రకృతి **మిగతా 2లో..**

## నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత





**● జాతీయ జల మిషన్ డైరెక్టర్ అర్చన వర్మ**

నస్పూర్, అక్టోబర్ 06, ప్రభాతవార్త

నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జాతీయ జల మిషన్ డైరెక్టర్ అర్చన వర్మ అన్నారు. సోమవారం జాతీయ స్థాయి 51వ వెబినార్ కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని రాజౌరి జిల్లా కలెక్టర్ అభిషేక్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌లతో జలసంచాయి జన భగీదారి కార్యక్రమంలో నీటి వనరుల ఆవశ్యకత, పరిరక్షణ బాధ్యతలపై చేపట్టిన చర్యల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ **మిగతా 2లో..**

## వైద్యవిద్యలో సీట్లు సాధించిన విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

**✻ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

ఆసిఫాబాద్, అక్టోబర్ 06, ప్రభాతవార్త

జిల్లాలో మైనారిటీ విద్యాసంస్థలలో విద్య అభ్యసించి వైద్య విద్య (ఎంబిబిఎస్)లో సీట్లు సాధించడం అభినందనీయమని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కలెక్టర్ ఛాంబర్లో వైద్య విద్యలో సీట్లు సాధించిన విద్యార్థులను శాలువా, మొక్కలతో అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగు తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు **మిగతా 2లో..**



## స్వర్ణ జలాశయం నుంచి 1075 క్యూసెక్కుల నీటి విడుదల

సారంగాపూర్, అక్టోబర్ 06, ప్రభాతవార్త

మండలంలోని జలాశయం పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకుంది ఎక్కువ మహారాష్ట్రలోని జిల్లాలలో కురుస్తున్న వర్షాల కారణంగా జలాశయంలోనికి 700 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది దీనితో అధికారులుగమనించి, సోమవారం ఒక గేటు ద్వారా 1075 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. జలాశయం పూర్తి నీటిమట్టం 1183అడుగులకు కాగా ప్రస్తుతం అదే స్థాయికి చేరుకుంది. వాగు పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు సూచించారు.





## కొమురం భీం వర్ధంతి సభకు పటిష్టమైన బందోబస్తు: ఏఎస్పీ

కెరమెరి, అక్టోబర్ 06, ప్రభాతవార్త

నేడు నిర్వహించనున్న కొమురం భీం వర్ధంతి కార్యక్రమానికి పటిష్టమైన పోలీస్ బంధవస్తు ఏర్పాటు చేసినట్లు ఏఎస్పి చిత్త నిరంజన్ అన్నారు. సోమవారం జోడేఘాట్లో సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందితో మాట్లాడారు పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై సూచనలు మార్గదర్శకాలు ఇచ్చారు. పెద్ద సంఖ్యలో ప్రజలు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొననున్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని ఎ.ఎస్.పి. చిత్తరంజన్ తెలిపారు. జోడేఘాట్ ప్రాంతంలో సమగ్ర భద్రతా చర్యలు తీసుకున్నామని, కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరగడానికి అన్ని **మిగతా 2లో..**

## వైద్యవిద్యలో సీట్లు సాధించిన విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి)

కాగజ్‌నగర్‌లోని బాలుర మైనారిటీ విద్యాసంస్థలలో చదివి వైద్య విద్యలో సీటు సాధించిన సయ్యద్ అంజద్ అలీ, సయ్యద్ ఇక్రాముద్దీన్, సయ్యద్ అబుజార్‌లను అభినందించారు. సీట్లు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మంచి విద్యను అభ్యసించి వైద్యులుగా ఆసిఫాబాద్ జిల్లాలో సేవలందించాలని కోరారు. వీరి ప్రతిభ విద్యార్థులకు ఆదర్శనీయమని, తల్లితండ్రులు మైనారిటీ గురుకులాలలో తమ పిల్లలను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ నదీమ్, మైనారిటీ అకాడమిక్ సమన్వయకర్త రిజ్వాన్, విజిలెన్స్ అధికారి తాహెర్, కళాశాల పూర్వ ప్రిన్సిపల్ జబ్బర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం వర్ధంతి సభకు పటిష్టమైన బందోబస్తు: ఏఎస్పీ

(మొదటిపేజీ తరువాయి)

స్థాయిల పోలీసు సిబ్బంది నియమించిన్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లలో మొత్తం 462 మంది పోలీస్ అధికారులు మరియు సిబ్బంది డ్యూటీలో ఉండనున్నారు. వీరిలో ఏఎస్పి, డిఎస్పి, సీఐ, ఆర్ఐ, 8 మంది ఎస్సై, ఆర్ఎస్ఐ, 25 మంది ఏఎస్ఐ, హెచ్‌సి, 51 మంది పిసిలు, 136 మంది డబ్ల్యూపిసిలు, 56 హోంగార్డ్స్, 79 మంది ప్రముఖ ప్రదేశాలు, వేదిక, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ, వసతి సదుపాయాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనంగా సీసీ కెమెరా పర్యవేక్షణతో పాటు ప్రత్యేక పహారా బృందాలు, ట్రాఫిక్ నియంత్రణ బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, వాంకిడి సీఐ సత్యనారాయణ, కెరిమేరి ఎస్సై మధుకర్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ పాలనకు పునర్ వైభవం

(మొదటిపేజీ తరువాయి)

వైపరీత్యాలు సంబవించిన, ప్రభుత్వానికి అవసమైన సర్వేలలో ప్రాథమిక విచారణ అధికారిగా, విధులు నిర్వహిస్తూ, లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే సంక్షేమంలో ప్రధాన బాధ్యతలను జి.పి.ఓ లు నిర్వహించనున్నారు.

### జిపిఓల నియామాకంతో రెవెన్యూ పనుల వేగం

**- జైపూర్ తహశీల్దార్ వనజా రెడ్డి**

జిపిఓల నియామాకంతో గ్రామ స్థాయిలో రెవెన్యూ పనులు వేగంగా జరుగుతాయని, మండలంలోని గ్రామాలకు 10 మంది జి.పి.ఓలు నియమితుల య్యారని, కుల, ఆధాయ ధ్రువీకరణ పత్రాలు, ఇతర రెవెన్యూ సేవల కొరకు జి.పి.ఓలను సంప్రదించాలని జైపూర్ తహశీల్దార్ వనజారెడ్డి పేర్కొన్నారు.

## మానవత్వం చాటిన బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్

**బెల్లంపల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి బస్తీకి చెందిన ఆటో డ్రైవర్ బండి రాము ఇటీవల అనారోగ్య కారణంగా స్వర్గీయులయ్యారు. వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 5 వేల రూపాయలు బండి రాము 11 రోజుల కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్, జనరల్ సెక్రెటరీ సాహిని రాజం, ఆటో పాయింట్ ఇన్చార్జి సాయి కృష్ణ, కార్యవర్గ సభ్యులు చోటు సల్మాన్ ఖాన్, జోడి తిరుపతి. తదుపరి ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ ఆటో యూనియన్ గురించి మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణ ఆటో డ్రైవర్లకు తెలియజేయు విషయం గత ఎలక్షన్లకు ముందు ఆటో యూనియన్‌లో సభ్యత్వం పొంది ఆటో టాప్ నంబర్లు తీసుకొని వేసుకోకుండా ఉన్నవారికి బెల్లంపల్లి ఆటో యూనియన్ నుండి సభ్యత్వం తొలగిస్తూ వారి నంబర్ వేరే వారికి ఇవ్వబడును. సభ్యత్వం పొంది టాప్ నెంబర్ తీసుకున్న ఆటో డ్రైవర్ వారి ఆటోకు టాప్ నెంబర్ వేసుకోగలరు. కొత్తగా వచ్చిన ఆటోలకు ఆటో యూనియన్ల సభ్యత్వం తీసుకొని యూనియన్ ద్వారా ఇస్తున్న టాప్ నెంబర్ వేసుకోగలరని తెలియజేశారు.



# నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

జల మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ జల సంచాయి జన భగీదారి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని తెలిపారు. దేశ వ్యాప్తంగా వివిధ జిల్లాలలో విజయవంతంగా అమలు చేసిన నీటి సంరక్షణ కార్యక్రమాల ప్రదర్శన, ఇతర అంశాలతో జాతీయ జల శక్తి శాఖ ఆధ్వర్యంలో వెబినార్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. జల సంరక్షణలో ప్రజలందరినీ భాగస్వామ్యులను చేయడం, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినందుకు గాను 2 కోట్ల రూపాయల అవార్డుకు అర్హులయ్యారని తెలిపారు. దేశంలో జల సంరక్షణ కొరకు ప్రధానమంత్రి జల సంచాయి జన భగీదారి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని 18 మండలాలలో 16 గ్రామీణ, 2 పట్టణ ప్రాంతాల మండలాలు ఉన్నాయని, 82 శాతం గోండ్వానా శిలలు, 18 శాతం ఆర్కియన్ శిలలతో ఏర్పడి ఉందని తెలిపారు. జిల్లాలో సింగరేణి కాలరీస్, ఓరియంట్ సిమెంట్, ఇసుక మైనింగ్ రిత్యా ఎక్కువ నీరు అవసరం ఉందని, వర్షాధార పంటలు సాగు చేయడం జరుగుతుందని, వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ద్వారా నీటి సంరక్షణ జరుగుతుందని తెలిపారు. గత సంవత్సరం జిల్లాలో 43 వేల 545 ఇంకుడు గుంతలు, 5 వేల 372 సామాజిక ఇంకుడు గుంతలు జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, తద్వారా భూగర్భ జల పరిమితి పెరిగిందని తెలిపారు. అటవీ పరిసర ప్రాంతాలలో బౌండరీ ట్రెంచ్ లు ఏర్పాటు చేయడం ద్వారా అటవీ జంతువుల నుంచి రక్షణే కాకుండా వర్షాకాలంలో నీటి సంరక్షణ కొరకు ఉపయోగపడుతుందని తెలిపారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో చెక్ డ్యాములు నిర్మించడం, చెట్లు నాటడం ద్వారా భూగర్భ నీటి స్థాయిని వృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున పంపిణీ చేసి నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవడం జరిగిందని, గత 3 సంవత్సరాలలో 45 లక్షల మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. జిల్లాలో వరి, పత్తి పంట సాగు విస్తీర్ణం, దిగుబడి పెరిగిందని, భూగర్భ జల స్థాయితో పాటు నీటి నాణ్యత పెరిగిందని తెలిపారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళ గ్రూపుల ద్వారా సమావేశాలు నిర్వహించి భూగర్భ జల స్థాయి పెరిగేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. దేశంలో మంచిర్యాల జిల్లాలో జల సంచాయి జన భగీదారి కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని, మిగతా జిల్లాలలో కార్యక్రమం అమలులో మంచిర్యాల జిల్లాను స్ఫూర్తిగా తీసుకోవాలని జాతీయ జలమిషన్ డైరెక్టర్ తెలిపారు. వెబినార్‌లో భాగస్వాములైన విద్యార్థులు జల సంరక్షణపై అడిగిన ప్రశ్నలకు సమాధానం అందించి, నీటి సంరక్షణపై మంచిర్యాల జిల్లా విద్యార్థులు కలిగి వున్న అవగాహన అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, విద్యాశాఖ సమగ్ర శిక్ష సమన్వయకర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

**పెంచికల్ పేట్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండలం ఎల్లూర్ గ్రామానికి చెందిన కొడిపే సతీష్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను సోమవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఎమ్మెల్సీ దండే విఠల్ ఆదేశాల మేరకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి ఎమ్మెల్సీ అండగా ఉంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో నాయకులు సదాశివ్, సంతోష్, అతహబేగ్, భుజంగారావ్, ఇలియాజ్, ఆశన్న లహంచు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీలో పలువురు నాయకుల చేరిక

**పెంచికల్ పేట్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

పెంచికల్ పేట్ మండలంలోని కమ్మర్గామ్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు సోమవారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా కోనేరు కోనప్ప మాట్లాడుతూ నాయకులు బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచులు పాలే సుధాకర్ మడప శ్రీనివాస్ నాయకులు రామన్న వెంకటి తదితరులు పాల్గొన్నారు.



## ఆసిఫాబాద్ బంద్ ప్రశాంతం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

హిందువుల పండుగలపై పోలీసులు విధిస్తున్న ఆంక్షలకు నిరసనగా సోమవారం జిల్లా కేంద్రంలో అచలపక్షం, పలు సంఘాల నాయకుల పిలుపు మేరకు వ్యాపార సంస్థలు బందులో పాల్గొన్నాయి. ఇటీవల జరిగిన వినాయక నిమజ్జన వేడుకలు, బతుకమ్మ సంబరాలు, దుర్గ, శారదదేవి నిమజ్జన వేడుకల్లో పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారని పలువురు మండిపడుతున్నారు. దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో పోలీసులు అత్యుత్సాహాన్ని చూపెట్టడంతోపాటు మహిళల పట్ల అసభ్యకరంగా అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దీంతోపాటు పలువురుపై కేసు నమోదు చేయడంతో పాటు ఉత్సవాల్లో ఏర్పాటు చేసిన డీజేలను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసులు పెట్టడంతో రాజకీయ పార్టీల నాయకులు, పలు సంఘాల నాయకులు మండిపడుతున్నారు. పండుగల పై పోలీసులు ఆంక్షల విధింపును విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పట్టణ బంద్‌లో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలిపారు.

## జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన ఎంపిడిఓ

**జైపూర్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దృష్ట్యా (మండల అభివృద్ధి అధికారి) ఎంపిడిఓ జి. సత్యనారాయణ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను సోమవారం సందర్శించారు. ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, రిసెప్షన్ సెంటర్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్, గ్రామ పంచాయతీ ఎన్నికల మెటీరియల్‌లని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు ఎంపిఓ శ్రీపతి బాపు రావు, సూపరింటెండెంట్ భాగ్య లక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ మధు లత, పంచాయతీ కార్యదర్శి ఉదయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్ సిబ్బంది ఉన్నారు.



# కోల్డ్‌రిఫ్ సిరప్ వినియోగం వెంటనే నిలిపివేయండి

## మంచిర్యాల జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత

**నస్పూర్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

జిల్లాలో చిన్నపిల్లలలో దగ్గును నియంత్రించేందుకు వినియోగించే కోల్డ్‌రిఫ్ సిరప్ వాడకాన్ని వెంటనే నిలిపివేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డి.జి. హెచ్.ఎస్.), తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ మార్గదర్శకాల ప్రకారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో కోల్డ్ రిఫ్‌సిరప్ వినియోగించడం వెంటనే ఆపాలని, సిరప్ సంబంధిత నిల్వలు జిల్లాలో అందుబాటులో లేవని, జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, ఫార్మాసిస్టులు, ఏజెన్సీలు తమ వద్ద సిరప్ నిల్వలు ఉన్నట్లయితే వెంటే సమాచారం అందించాలని తెలిపారు. తమిళనాడులోని కాంచీపురం జిల్లాకు చెందిన శ్రేసన్ ఫార్మా 2025 మే నెలలో తయారు చేసిన బ్యాచ్ నం. ఎస్ఆర్ 13 నుండి వచ్చిన కోల్డ్‌రిఫ్ సిరప్ వినియోగించడం వలన చిన్న పిల్లలలో అనారోగ్య సమస్యలు రావడంతో ఈ మందు నిషేధించడం జరిగిందని, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో అనేక మంది పిల్లల మరణానికి కోల్డ్ రిఫ్ సిరప్ వినియోగంతో సంబంధం ఉండటంతో ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



జిల్లాలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ప్రకారం నమోదు చేసుకున్న అన్ని ఆసుపత్రులు, ఫార్మసీ కేంద్రాలు, చిన్నపిల్లల వైద్యులు, ప్రైవేట్ వైద్యుల వద్ద కోల్డ్‌రిఫ్ సిరప్‌లు ఉండరాదని, సిరప్ నిల్వలు కలిగి ఉన్న వారు జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో / టోల్ ఫ్రీ నం. 1800 599 6969లో వివరాలు అందించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభావిత బ్యాచ్ సిరప్ నిల్వలను గుర్తించి, నిలిపివేయడానికి ఫార్మసీలు, హోల్‌సేల్ వ్యాపారులు, ఆసుపత్రులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు తమ పరిధిలోని గ్రామాలలో ఉన్న ఫార్మసీల వద్ద ఉన్న సిరప్‌ల వివరాలు తీసుకోవాలని తెలిపారు. 2 సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలకు ఎలాంటి దగ్గు మందుల వినియోగానికి వైద్యులు సూచించరాదని, తల్లిదండ్రులు పిల్లల వైద్య నిపుణుల సూచన ద్వారా మాత్రమే మందులను వినియోగించాలని, ఫార్మాసిస్టులు / డ్రగ్గిస్టులు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించరాదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## శ్రీరాంపూర్ ఓసీపీలో ఎస్‌సిఎంఎల్‌యు (ఐఎన్టీయూసీ) సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నస్పూర్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

శ్రీరాంపూర్ ఓసీపీలో పిట్ కార్యదర్శి ఓరం జగన్, పిట్ కమిటీ సమన్వయంతో సోమవారం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఇంచార్జ్ జెట్టి శంకర్ రావు ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, సభ్యత్వ నమోదులో శ్రీరాంపూర్ ఉపరితల గని కార్మికులు పెద్ద సంఖ్యలో సభ్యత్వం పొందారని, యూనియన్ స్కానర్ ద్వారా సభ్యత్వ రుసుము చెల్లించి స్వచ్ఛందంగా సభ్యులుగా చేరినట్లు పేర్కొన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర మంత్రులు, కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధుల సమన్వయంతో నిరంతరం కృషి చేస్తున్న ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్‌కు కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు గరిగ స్వామి, కలవేణి శ్యామ్, తిరుపతి రాజు, జీవన్ జోయల్, శీలం చిన్నయ్య, బ్రాంచ్ నాయకులు, చంద్రమోహన్, లక్ష్మీ నారాయణ, తిరుపతి, అన్ని షిఫ్టుల కార్యదర్శులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శికి సన్మానం

**సారంగాపూర్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

మండలానికి చెందిన కరిపే విలాస్ బిజెపి నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితుడైనందున అతనికి కౌట్ల (బి) బిజెపి కార్యవర్గ సభ్యులు ఐర రాజారెడ్డి, పాతయిరా పోతారెడ్డి, మండల బిజెపిపార్టీ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, అదేవిధంగా బోరిగాం మధు, జాం బీజేపీ శాఖ రాజేశ్వర్, చారి, అంబాజీ, మహేందర్ తదితరులు అతనికి శాలువా వేసి సన్మానం చేసినారు. వారు మాట్లాడుతు మీరు మరింత ముందుకు వెళ్లి బిజెపి పార్టీని జిల్లా స్థాయిలో వ్యాప్తి చేసి మరిన్ని పదవులు పొందాలని ఆశిస్తున్నానమని తెలిపారు.

## చైర్మన్‌ని సన్మానించిన పోచమ్మ భక్తులు

**సారంగాపూర్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ అడెల్లి మహా పోచమ్మ దేవస్థానం వద్ద గత నెల 28, 29 తేదీలలో జరిగిన గంగ నీళ్ల జాతర సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అని రకాల సౌకార్యక్రమలు, కల్పించి నందుకు, భక్తులుకు సహకరించినందుకు ఆలయ చైర్మన్ సింగం భోజాగౌడ్, ఎగువ శ్రేణి అధికారి అంబడిపల్లి రాజేష్, సేవాదారులు తుమ్మ సాయన్న, కమ్మంపెల్లి లక్ష్మణ్ గార్లను కౌట్ల (బి) అడెల్లి పోచమ్మ భక్తులు స్థానిక దేవస్థానం వద్ద ఘనంగా సన్మానించారు. అతను మాట్లాడుతు మీ అందరి సహాయ సహకారలతో విజయవంతం చేయడం జరిగింది అని తెలిపారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శ

**బోథ్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

మండలంలోని పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బండారి శ్రీధర్ రెడ్డి నిగిని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్న మేన్ సింగ్‌ని పలకరించారు. అలాగే బాబేర తాండ గ్రామానికి చెందిన జాదవ్ డేబాజీ కుమారుడు ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న శ్రీధర్ రెడ్డి బృందం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వీరితో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు రాథోడ్ రాము, దేవేందర్, రవీందర్, మాజీ ఉపసర్పంచులు రూప్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలి

**ఆసిఫాబాద్, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

అర్హులైన రైతులు ఎన్ఎఫ్బిఎస్ పథకంలో 19 నుంచి 60ఏళ్ల లోపు వయసు కలిగిన రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చని కిసాన్ మిత్ర జిల్లా కోఆర్డినేటర్ కుమ్ర వినాయక్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారుడు 2017 ఏప్రిల్‌లో మృతి చెంది ఉండాలని నేషనల్ ఫ్యామిలీ బెన్ఫిట్ స్కీమ్ క్రింద అసహజ మరణం, ప్రకృతి వైపరిత్య మరణం, ఆత్మహత్యలు జరిగి మరణించిన కుటుంబానికి రూ.20 వేలు వస్తాయన్నారు. దరఖాస్తుదారులు డెత్ సర్టిఫికెట్, కులం, ఆదాయం, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, జత చేసి తాహసిల్దార్ కార్యాలయంలో అందించాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా కిసాన్ మిత్ర హెల్ప్ లైన్ నెం.9490900800 ఫోన్ చేసి సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 వరకు ఫోన్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని పేర్కొన్నారు.



## పోలీస్ సిబ్బందికి ఉలెన్ జాకెట్లు పంపిణీ

**ఆసిఫాబాద్, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

కొమురం భీం జిల్లా వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఉలెన్ జాకెట్లు పంపిణీ చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ హోంగార్డ్స్, సిబ్బంది శ్రేయస్సు కొరకు అవసరమైన ఉలెన్ జాకెట్లు, టీషర్టు, రేయిన్ కోట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది వాతావరణ మార్పులు, శ్రమతో కూడిన విధులు ఎప్పటికప్పుడు బయట పర్యటనల్లో ఉండే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వారికి అవసరమైన వస్తువులను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (అడ్మిన్) పెద్దన్న, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**వేమనపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికలు నిబంధనలకు లోబడి నిర్వహించాలని మండలంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఎంపిడిఓ కుమారస్వామి, తహసిల్దార్ సాయిబాబు క్షేత్ర స్థాయి సిబ్బందికి సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అలాగే గ్రామపంచాయతీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురైన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై కోటేశ్వర్ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. గ్రామ పంచాయతీలో శానిటేషన్, త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలని అదేవిధంగా ప్లాంటేషన్ పనులు వాచర్ పేమెంట్, ప్రతి కూలీ ఈ కేవైసి పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అర్డబ్లుఎస్ ఏఈఈ సాయి కృష్ణ, పీఆర్ఏఈఈ ప్రదీప్, ఎంపిడిఓ, తహసిల్దార్‌ల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ వాల్వ్ ఆపరేటర్ల సమ్మె ప్రభావం

## 17 మండలాలు, 3 మున్సిపాలిటీల్లో త్రాగు నీటి సమస్యతో అల్లాడుతున్న ప్రజలు

**బెల్లంపల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

మిషన్ భగీరథ తాగునీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న వాళ్ళు ఆపరేటర్లు గత 15 రోజులుగా 6 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సమ్మె ప్రభావంతో మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపాలిటీ, ఏడు మండలాలు, ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని 3 మండలాలు, ఆసిఫాబాద్ మున్సిపాలిటీ, బెల్లంపల్లి నియోజక వర్గంలోని 7 మండలాలు, ఒక మున్సిపాలిటీ, సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్ మునపాలిటీ, 7 మండలాల్లో త్రాగు నీటి సరఫరా 17 మండలాలలో పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు త్రాగు నీటి తీవ్ర ఎద్దడితో అల్లాడుతున్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో వాల్వ్ ఆపరేటర్లు గత 15 రోజులుగా, బెల్లంపల్లి నియోజకవర్గంలో 7 రోజులుగా మొత్తం దాదాపు 630 మంది వాల్వ్ ఆపరేటర్లు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మె ప్రభావంతో బెల్లంపల్లి, ఆసిఫాబాద్, కాగాజ్‌నగర్ మున్సిపాలిటీలతో పాటు 1165 గ్రామాల్లో ప్రజలకు త్రాగు నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాదు గత వారం రోజులుగా ఎడ తెగని వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో ప్రజలు వాగులు వంకల చెంతన చేరి త్రాగు నీరు తెచ్చు కోవాల్సి వస్తోంది. మున్సిపాలిటీల్లో వాటర్



ఫ్లాంట్ల ను ఆశ్రస్తున్నారు. ఇదే అదునుగా భావించిన వాటర్ ఫ్లాంట్ల నిర్వాహకులు అందినంత త్రాగు నీటి పేర దోచుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతి నిధులు స్పందించి వాల్వ్ ఆపరేటర్ల వేతనాలు ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జోనల్ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు జిల్లా బాక్సర్లు ఎంపిక



**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ బాయ్స్ అండ్ గల్స్ స్టేట్ బాక్సింగ్ ఛాంపియన్ ఎంపిక పోటీలు సోమవారం కాగజ్‌నగర్‌లో నిర్వహించారు. డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్‌జిఎఫ్ సెక్రటరి బి. వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 బాలుర విభాగంలో సిహెచ్ బాబ్జీ (44-46 కిలోల బరువు విభాగం), ఫరాన్ ఖాన్ (49-49 కిలోల బరువు విభాగం), పి.సాయిగౌడ్ (63-66 కిలోల బరువు విభాగం), షేక్ అబ్దుల్ ఇలియాజ్ (63-66 కిలోల బరువు విభాగం)లో అదే విధంగా అండర్ -17 బాలికల విభాగంలో టి. సంజన (54-57 కిలోల బరువు విభాగం) ప్రతిభ కనబర్చి జోనల్ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభకనబర్చిన బాక్సర్లు ఈనెల 8వ తేదీన నిర్మల్ జిల్లాలో జరిగే జోనల్ స్థాయి బాక్సింగ్ పాల్గొననున్నట్లు అధ్యక్షుడు వి. మధు, కార్యదర్శి ఎం. శేఖర్, చైర్మన్ శినాయర్, కోశాధికారి రామకాంత్ యాద్, జిల్లా బాక్సింగ్ ప్రెసిడెంట్ వేముర్ల మధు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన బాక్సర్లను పలువురు అభినందించారు.

# కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని ఉన్నత స్థాయిలో రాణించాలి

### – సలహా సమితి అధ్యక్షుడు దాసరి వెంకటేష్

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

కంప్యూటర్ సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని ఉన్నత స్థాయిలో రాణించాలి శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సలహా సమితి అధ్యక్షుడు దాసరి వెంకటేష్ అన్నారు. సోమవారం శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం ద్వారకానగర్ కాగజ్‌నగర్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దాసరి వెంకటేష్ మాట్లాడుతూ కంప్యూటర్ విద్య నేటి కాలంలో చాలా ఆకస్తికరమైన జ్ఞానమని, అది నేడు కంప్యూటర్లలో మనకు సాధ్యమని అన్నారు. పాఠశాలలో కంప్యూటర్ విద్య పిల్లలకు విస్తృతమైన సమాచార ప్రపంచాన్ని యాక్సెస్ చేయడానికి సహాయ పడుతుందని, విదనయార్థఉలు కంప్యూటర్ సహాయంతో వారు కోనేరుకే ఏదైనా సమాచారాన్ని కనుకొనవచ్చని అన్నారు. పిల్లలు కంప్యూటర్ ఉపయోగించి భోధించిన అంశంపై పరిశోధనలు చేయడం చేర్చుకోవచ్చని అన్నారు. విద్యార్థులందరికీ ఉపయోగకరంగా ఉండేలా కంప్యూటర్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాచార్యులు, ఆచార్య బృందం , విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







# స్థానిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుడిల పని చేయాలి

**సిరికొండ, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

సిరికొండ మండలంలో ఖానాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బుక్య జాన్సన్ నాయక్ సిరికొండ మండలంలోని చిమ్మన్ గుడి, ఫకీర్ నాయక్ తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసే జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు గ్రామాలల్లో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మండల మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తక్కువ బరువుతో శిశువు జననం

## నియోనాటల్ వాహనంలో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలింపు

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 06 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని దేద్ర గ్రామానికి చెందిన నాగుల్ వాడ్ నికిత పురిటి నొప్పులతో బజార్‌హత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చింది. ఆమె కొద్ది సేపటి తరువాత ఆడబిడ్డకు జన్మనిచ్చింది. బేబీ తక్కువ బరువుతో జన్మించడంతో వెంటనే వైద్య సిబ్బంది ఆదిలాబాద్‌లోని నియోనాటిల్ వెహికల్‌కు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన సిబ్బంది ఆసుపత్రికి వచ్చి శిశువును రిమ్స్‌కు తరలించారు. ఈ సందర్భంగా నియోనాటిల్ వాహన సిబ్బంది మాట్లాడుతూ తక్కువ బరువుతో జన్మించిన శిశువులకు ఊపిరితిత్తులు, హృదయం పూర్తిగా అభివృద్ధి చెందదని, ఇతర సమస్యలు కూడా వస్తాయని అందుకే వారిని వెంటనే ఎస్ఎన్‌సియు వార్డుకు తరలించాల్సి ఉంటుందని తెలిపారు. నవజాత శిశువుల మరణాల నివారనే లక్ష్యంగా 2024లో ప్రభుత్వం ప్రత్యేక వైద్య పరికరాలతో ఉన్న నియోనాటల్ వాహనాలను ప్రవేశపెట్టిందని వెల్లడించారు. ఇలాంటి వాహనాల వల్ల నిరుపేద కుటుంబాలకు అద్భుతమైన సేవలు అందుతాయని వారి కుటుంబీకులు హర్షం వ్యక్తం చేశారు.

# నేడు విద్యాసంస్థలకు సెలవు

### - ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

కొమురం భీం 85వ వర్ధంతిని పురస్కరించుకొని కుమురం భీం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలకు (పాఠశాలలు, కళాశాలలు) సెలవు ప్రకటించడం జరిగిందని ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్ ప్రాంతంలో కొమురం భీమ్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 7వ తేదీన ప్రకటించిన సెలవుకు బదులుగా నవంబర్ 8వ తేదీ రెండవ శనివారం రోజున పని దినముగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



# వర్ష వాస్ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వివేక్ రాక

**వాంకిడి, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో మంగళవారం నిర్వహించనున్న 34వ వర్ష వాస్ ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర బొగ్గు గనులు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరవుతున్నరని మండల భారతీయ బౌద్ధమగ సభ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుర్గం దుర్గాజి, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే సోప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రేలు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి వాంకిడి మండల చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గత మూడు నెలల నుండి స్థానిక బుద్ధ విహార్‌లో బుద్ధ అండ్ హిస్ దమ్మ గ్రంథ పట్టణ కార్యక్రమం బౌద్ధ గురు బంతే భరద్వాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతుందని, బౌదులకు పవిత్రమైన ఆషాడ మాసం నుండి అశ్విని మాసం వరకు ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసుకొని మంగళవారం పౌర్ణమి రోజున ముగింపు నిర్వహించిన సందర్భంగా రాష్ట్ర బొగ్గు గనులు మరియు కార్మిక శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. ముగింపు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు.

## న్యాయమూర్తిపై దాడిని ఖండిస్తున్నాం..

సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై దాడి ప్రయత్నాన్ని బౌద్ధ సంఘం, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం, రమాబాయి మహిళా మండలి పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కుల దురహంకారం, మత అసహనమూ నేడు దేశమంతటా రాజ్యమేలుతున్నాయి. రాజ్యాంగం పట్ల, ప్రజాస్వామ్యం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల ఏమాత్రం గౌరవం లేని అనాగరిక, అసాంఘిక శక్తులు విచ్చలవిడిగా విజృంభిస్తున్నాయి. వీటిని కట్టడి చేయాల్సిన పాలకులు ప్రత్యక్షంగానో పరోక్షంగానో వారిని ప్రోత్సహిస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తున్నదని అన్నారు. సిజెఐ పై దాడికి ప్రయత్నించిన అడ్వకేట్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, ఉప్రే, కార్యదర్శి రోషన్ ఉప్రే, బౌద్ధ ఉపాసకులు పాండురంగ జాడే, సమాజ అధ్యక్షులు శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ప్రతాప్ రాంటికే, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు కొయ్యల మహేష్, నాయకులు రమేష్ నూతన్, మనోజ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు నలిమెల మహేష్ వర్మ


**నస్పూర్, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ వేతనాలు వడ్డీతో సహా తక్షణమే చెల్లించాలని, లేనిపక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా నాయకులు నలిమెల మహేష్ వర్మ అన్నారు. సోమవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి కాంట్రాక్టు కార్మికులు నిర్వహించిన ధర్నా, నిరసన కార్యక్రమానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ మంచిర్యాల జిల్లా నాయకుడు మహేష్ వర్మ మాట్లాడుతూ, సిఆర్ఆర్ కంపెనీ, ఉదయ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు కాంట్రాక్టు కార్మికులకు 4 నెలల జీతాలు ఇవ్వకుండా, విధులకు తీసుకోకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో ఎవరిని సంప్రదించాలో తెలియక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ ను సంప్రదించగా కాంట్రాక్టు కార్మికుల ఇప్పిస్తానని చెప్పి, ఇప్పుడు సంబంధం లేదని మాట మార్చారని మండిపడ్డారు. మోసపూరిత కంపెనీలకు కాంట్రాక్ట్ ఎలా ఇస్తున్నారని, కార్మికుల శ్రమను దోచుకున్న కంపెనీలపై చర్యలు తీసుకొని బ్లాక్ లిస్టులో పెట్టాలని, సదరు కంపెనీల లైసెన్స్ రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధిత కార్మికులకు తెలంగాణ రాజ్యాధికార అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పాకాల దినకర్, దాస్యపు దీపక్ కుమార్, పడాల శివతేజ, సిపతి సాయి కుమార్, ఎండి లతీఫ్, కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ తీగలు... ప్రమాద సూచికలు

**వేమనపల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త**



వేమనపల్లి మండలం ముల్కలపేట గ్రామంలోని రక్షిత నీటి ట్యాంకుకు వెళ్ళే మార్గంలో విద్యుత్ తీగలు క్రిందికి వేలాడుతూ ఉండటంతో ప్రమాదం పొంచి ఉందని సమీప కాలనీ వసూలు ఆందోళన చెందుతున్నారు. ఒకే విద్యుత్ స్తంభానికి పై భాగంలో ఉన్న తీగలు అలాగే కింది భాగంలో కూడా ఉండటంతో తీగలు వేలాడుతున్నాయి. దీంతో కొద్ది ఎత్తులో వెళ్ళే వాహనాలకు తగిలి ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. ఇప్పటికైన విద్యుత్ అధికారులు స్పందించి వేలాడుతున్న విద్యుత్ తీగలు సరి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపు ప్రారంభం

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 06, ప్రభాతవార్త :**



ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వేంపల్లి గ్రామంలో సోమవారం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపును కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి ప్రత్యేక క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సమాజ సేవ ద్వారా విద్యార్థుల వ్యక్తిగత వికాసాన్ని ప్రోత్సహించడం, విద్యార్థులలో సామాజిక సంక్షేమాన్ని పెంపొందించడం, పక్షపాతం లేకుండా సమాజసేవ చేయడం, సమాజ అభివృద్ధిలో యువతను చురుగా భాగస్వాములను చేయడం కోసం ఎన్ఎస్ఎస్ క్యాంపు ఉపయోగపడుతుందన్నారు. ఈ ప్రత్యేక క్యాంపు వారం రోజులపాటు నిర్విరామంగా కొనసాగుతుందని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ వారు ఇచ్చిన ఈ సమాజ సేవా కార్యక్రమంను విద్యార్థులు మనస్ఫూర్తిగా గ్రామస్థులకు వివిధ రకాలుగా సేవలు చేసి కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనర్సింహం మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ డిసిప్లేన్ పాటిస్తూ ఓపికతో పని చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెఈ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ రామ్మోహన్, కళాశాల కోర్డినేటర్ దుర్గం జనార్ధన్, ఎంఈఓ వేణుగోపాల్, లెక్చరర్లు ఎం. రాజేశ్వర్, దేవేందర్, బి. వెంకటేశం, గెస్టు ఫ్యాకల్టీ కళాశాల సీనియర్ అసిస్టెంట్ సిహెచ్ సత్యనారాయణ,అబ్దుల్ కరీం, పంచాయతీ సెక్రటరి ప్రవీణ్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**బోథ్, అక్టోబర్ 06 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బోథ్, బజార్‌హత్నూర్, సోనాల మండలాలకు చెందిన ప్రిసైడింగ్ అధికారులకు సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం రైతు వేదికలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎన్నికలు నిబంధనల ప్రకారం పకడ్బందీగా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు రమేష్, రాజేశ్వర్, శ్రీనివాస్, ఎంపీఓలు అతుల్ కుమార్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.